సైన్స్ ద్వారానే దేశాభివృద్ధి సాధ్యం

ఆర్యన్ స్కూల్‌లో విద్యార్థుల నమూనాలను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శాస్త్రవేత్త రాజాసింగ్ తంగడురి

ఐఐసీటీ శాస్త్రవేత్త డా.వెంకట్ మోహన్‌ను సత్కరిస్తున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.నీతారామారావు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 28: సైన్స్ ద్వారానే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆ దిశగా నేటి విద్యార్థులు ముందుకు సాగాలని డీఆర్‌డీవో శాస్త్రవేత్త రాజాసింగ్ తంగడురి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బృందావన్ కాలనీలోని ఆర్యన్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌డీవో శాస్త్రవేత్త రాజాసింగ్ హాజరై సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను పరిశీలించారు. విద్యార్థుల ప్రతిభను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలుష్యంతో భవిష్యత్ తరాల మనుగడకు ముప్పు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28: రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యం కారణంగా భవిష్యత్ తరాల మనుగడనే ప్రమాదంలో పడనుందని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) సీనియర్ శాస్త్రవేత్త డా.ఎస్.వెంకట్ మోహన్ అన్నారు. జూబ్లీహిల్స్‌లోని డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధి-సాంకేతిక జోక్యం' అనే అంశంపై డా.ఎస్.వెంకట్‌మోహన్ మాట్లాడుతూ.. దేశంలో వాతావరణ కాలుష్య పరిమాణం రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని, విపరీతంగా పెరుగుతున్న జనాభాకు తోడు పట్టణీకరణ, పారిశ్రామీకరణ తదితర కారణాలతో గాలిలో కార్బన్ డయాక్సైడ్ పరిమాణం ప్రమాదకర రీతిలో పెరుగుతోందన్నారు. వ్యర్థాలను రీసైకిల్ చేసుకోవడంతో పాటు ఇతర మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.కే.సీతారామారావు, అకడమిక్ డైరెక్టర్ ప్రొ. పుష్పా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాలలో..

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28: బంజారాహిల్స్‌లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సదస్సులో 'రోల్ ఆఫ్ మిషన్ లెర్నింగ్ ఇన్ మెటీరియల్స్ డిజైన్' అనే అంశంపై ప్రముఖ శాస్త్రవేత్త రవీంద్రనాథ్ బొబ్బిలి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా సైన్స్ అండ్ టెక్నాలజీలో సరికొత్త మార్పులు వస్తున్నాయన్నారు. అనంతరం కళాశాలలోని ఇంగ్లిష్ విభాగం ఆధ్వర్యంలో క్విజ్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. మహిపాల్ సింగ్ రావత్, సైన్స్ విభాగం అధిపతి ప్రొ.అబ్దుల్ మాజీద్ పాల్గొన్నారు.

శ్రీనిధి పాఠశాలలో..

వెంగళరావునగర్ ఫిబ్రవరి 28 : వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్‌లోని శ్రీనిధి పాఠశాలలో విద్యార్థులు బయోగ్యాస్, డ్రిప్ ఇరిగేషన్ తదితర అంశాలకు సంబంధించిన పలు ప్రదర్శనలు విద్యార్థులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేవీ రావు, సైన్స్ సొసైటీ జనరల్ సెక్రటరీ కె.రత్న విచ్చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కొల్లి లక్ష్మణ్, సుకుమార్, ప్రిన్సిపాల్ గీత, వైస్ ప్రిన్సిపాల్ విమల, రాజేశ్వరి, కో-ఆర్డినేటర్ సాయిరాం, పూర్ణిమ, అనితారావత్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలి..

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 28: విద్యార్థులు సైన్స్‌పట్ల మక్కువ కలిగి ఉండి నిత్యం నూతన అంశాలను తెలుసుకునేందుకు ప్రయత్నించాలని ఇస్రో శాస్త్రవేత్త సుధీర్, భవన్స్ న్యూ సైన్స్ డిగ్రీ కాలేజీ చైర్మన్ డాక్టర్ ఎస్.జైకిషన్, ప్రిన్సిపాల్ పేరాల కృష్ణరావు సూచించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28: ఉదయ్‌నగర్ సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో సైన్స్ వినియోగంతో ఎన్ని వస్తువులు అందుబాటులోకి వచ్చాయో తెలుపుతూ విద్యార్థులు నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ సుజాత పాల్గొన్నారు.

విద్యార్థుల సంకల్పానికి తోడ్పాటు అందిస్తున్నాం

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 28: విద్యార్థుల సంకల్పానికి తమ తోడ్పాటు ఎల్లప్పుడు ఉంటుందని మహవీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల సెక్రటరీ సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. కళాశాల సెక్రటరీ సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కళాశాల జాయింట్ సెక్రటరీ సంరెడ్డి ధనుంజయ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషశ్రీ, హెచ్‌వోడీ డాక్టర్ మధుసుదన్, కళాశాల డైరెక్టర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహన ఉండాలి

వ్యవసాయ యూనివర్సిటీ, ఫిబ్రవరి 28: సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన ఉండాలని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్) డైరెక్టర్ డా. శ్రీనివాస్ రావు తెలిపారు. జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, 250 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఇస్రో శాస్త్రవేత్త సుధీర్

ఎన్‌బీటీనగర్‌లో మహిళా భవన్ పనులను ప్రారంభించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

మహిళా భవన్ పనులు ప్రారంభం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28: బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎన్‌బీటీనగర్‌లో రూ.57లక్షల వ్యయంతో చేపట్టిన మహిళా భవన్ నిర్మాణ పనులను బుధవారం జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు శంకుస్థాపన జరిగినా కొన్ని కారణాల వల్ల పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బస్తీలో పెండింగ్‌లో ఉన్న బ్యాలెన్స్ వీడీసీసీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం బస్తీలోని కొన్ని వీధుల్లో కలుషిత నీరు సరఫరా అవుతోందని స్థానికులు మేయర్ దృష్టికి తీసుకువెళ్లగా జల మండలి అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

నిధులు విడుదల చేయండి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28: వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలో సివరేజీ, మంచినీటి పైపులైన్ పనులను చేపట్టేందుకు నిదులు మంజూరు చేయాలని జల మండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్‌రెడ్డిని కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి కోరారు. బుధవారం ఎండీని కలిసిన కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి ఆయా పనులకు సంబంధించిన ప్రతిపాదనలతో వినతిపత్రం అందజేశారు.

PUBLIC NOTICE

This is to inform the general public that M.Navaneetha is the owners of entire First Floor of H.No.6-3-66/1, Built Up Area 1400 sft., with an undivided share of land admeasuring 36 sq.yds., out of 60 sq.yds., Premieses No.6-3-66 situated at Premnagar, Khairtabad, Hyderabad who acquired the same vide Registered Gift Deed No. 1169/2018 dated 19-4-2018 and has approached Unity Small Finance Bank Ltd for Financial assistance.
Whosoever has got any claims or rights over the above mentioned property . Please contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.

PUBLIC NOTICE

It is hereby informed to all the General Public that my client **SRI NARAHARISETTY PAPA RAO,** S/o B.Balakrishna Rao intend to purchase the Plot No.308, admeasuring 1000 sq.yds in Sy.No.171/E/2/1/1, situated at Peddamangalaram Village, Moinabad Mandal, Ranga Reddy District from its previous owner T.Sridhar represented by his Irrevocable GPA Holder **M/s.Green Home Farms and Resorts Private Limited,** represented by its Managing Director **Mr.Hazrath B.Rao** for consideration and also paid part sale consideration to them.
If any person or persons having any concern, claim, right, interest or whatsoever with regard to the Schedule Property, they may put forth their objections with valid evidence within SEVEN DAYS from the date of this publication, failing which my client will proceed with getting executed the Sale Deed either in his favour or his nominees and any objections received consequent to the scheduled time herein above will not be entertained.
HENCE, THIS PUBLIC NOTICE
Sd/-J.SRI RAMA KRISHNA,
Advocate,
H.No.16-2-751/78, B-45,
SBH Colony, Beside Kondanda Ramalayam,Saidabad, Hyderabad.
Phone: 9948093411

కమ్మలకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ స్థానాలివ్వాలి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28 : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కమ్మ సామాజికవర్గానికి రెండు ఎంపీ స్థానాలు కేటాయించాలని కమ్మ రాజకీయ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గోపాలం విద్యాసాగర్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రధానంగా ఖమ్మం, మల్కాజిగిరిలో కమ్మల జనాభా అత్యధికంగా ఉందని, ఆ రెండు ఎంపీ స్థానాలు తమ సామాజికవర్గానికి కేటాయించాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ నేపథ్యంలో కలిగిన కుటుంబానికి చెందిన కుసుమ కుమార్‌కు ఖమ్మం, మల్కాజిగిరి నుంచి సత్యనారాయణ పేరును పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో వేదిక ప్రధాన కార్యదర్శి మంచికలపూడి భాను ప్రసాద్, ఉపాధ్యక్షులు అన్నె సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ రావు, కోశాధికారి బత్తిన శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

విజేతగా రాజేంద్రనగర్

వ్యవసాయ యూనివర్సిటీ, ఫిబ్రవరి 28: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని రిజిస్ట్రార్ డా. వెంకట రమణ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన వర్సిటీ తెలంగాణ రాష్ట్ర విభాగం మూడు రోజుల క్రీడల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఆయా వర్సిటీల నుంచి మొత్తం 119 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్ నరేందర్‌రెడ్డి, జెల్లా సత్యనారాయణ, విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ సురేశ్, డా.రవినాయక్, రీసెర్చ్ డైరెక్టర్ డా.రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మికాంతంకు సాధక పురస్కారం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28 : గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ విజేత మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ లక్ష్మికాంతం అరుదైన పురస్కారానికి ఎంపిక య్యారు. మార్చి 29న జైపూర్‌లో జరిగే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సమాజానికి విశిష్ట సేవలందించిన వారికి అందజేసే భారత అంతర్జాతీయ సాధన పురస్కారం బాలివుడ్ నటీ జాహ్నవి కపూర్ చేతుల మీదుగా అందుకోనున్నారు.

దుబాయ్ వెళ్లొచ్చేసరికి..

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28: దుబాయ్ వెళ్లొచ్చేసరికి ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిక వివరాల ప్రకారం.. అరవింద్‌నగర్ కాలనీకి చెందిన అజీజున్నీసా పర్వీన్ గత ఏడాది సెప్టెంబర్‌లో దుబాయిలో ఉన్న తన భర్త నిజాముద్దీన్ వద్దకు వెళ్లారు. ఈనెల 27న దుబాయ్ నుంచి తిరిగి వచ్చిన పర్వీన్ ఇంట్లోకి వెళ్లి చూడగా వస్తువులన్నీ చిందరవందరంగా పడి ఉన్నాయి. బెడ్‌రూమ్‌లోని అల్మారా పగులగొట్టి కనిపించింది. అల్మారాలో ఉండాల్సిన రెండు ఖరీదైన వాచీలు, 4 బట్టల సూట్‌కేసులు, కెమెరాలు, బంగారు చెవి దుద్దులు, వెండివస్తువులు మాయమయ్యాయి. ఈనెల 24న అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి చోరీ చేసి ఉండవచ్చని బాధితురాలు బుధవారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బెల్ట్‌షాపులపై పోలీసులు దాడులు

- భారీగా మద్యం బాటిళ్లు స్వాధీనం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28: బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు బస్తీల్లో బెల్ట్‌షాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. పీఎస్ పరిధిలోని బస్తీల్లో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయంటూ ఫిర్యాదులు వస్తుండటంతో ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. బంజారాహిల్స్ రోడ్ నం.14లోని వెంకటేశ్వరనగర్, బంజారాహిల్స్ రోడ్ నం.3లోని శ్రీ వెంకటేశ్వరనగర్ బస్తీ, బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎన్‌బీటీనగర్ బస్తీల్లో నాలుగు బెల్ట్‌షాపులపై పోలీసులు దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులపై 34(ఏ) ఎక్సైజ్ చట్టం కింద కేసులు నమోదు చేశారు.

మహిళా మూర్తులకు సత్కారం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28 : జీవితంలో స్వీయ అభివృద్ధి సాధించి, వివిధ రంగాల్లో రాణిస్తూ.. సామాజిక సేవలు చేస్తున్న పలువురు మహిళా మూర్తులను సత్కరించారు. గోనె వెంకటేశ్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ అధ్యాత్మికవేత్త, విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ అనంత లక్ష్మి, జాతీయ అవార్డు గ్రహీత, సామాజికవేత్త కవిత వెల్చి, సీనియర్ జర్నలిస్టు, సమితి వ్యవస్థాపకులు గోనె రాజేంద్రప్రసాద్‌తో కలిసి 20 మంది మహిళలకు సబల సత్యభామా అవార్డులను అందజేశారు. డాక్టర్ అనంత లక్ష్మి మాట్లాడుతూ.. సత్యభామ మహిళల స్వాభిమానానికి ప్రతీక, ఆ పేరుతో ఈ అవార్డును అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సహ వ్యవస్థాపకురాలు గోనె స్వర్ణ, ఆర్‌జే హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 28: ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ ఆర్ఐ సారిక హెచ్చరించారు. బుధవారం శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి రెవెన్యూ పరిధిలోని ఖారీజ్‌ఖాతా(ప్రభుత్వ భూమిని) కొందరు కబ్జా చేయడానికి గతంలో యత్నిస్తుండగా అప్పటి రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఎలాంటి నిర్మాణాలు చేయకుండా చర్యలు తీసుకున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం మారడంతో 20 రోజుల క్రితం కొందరు అక్రమార్కులు ఆదే ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి కడీలు పాతారు. విషయం తెలుసుకున్న అధికారులు వాటిని తొలగించారు. అయితే రెండు రోజుల క్రితం రాత్రి సమయంలో దాదాపు 500 గజాల స్థలంలో నిర్మాణం చేపట్టారు. దీంతో శంషాబాద్ తాసీల్దార్ నాగమణి ఆదేశాల మేరకు బుధవారం ప్రహరీ గోడను జేసీబీ సహాయంతో కూల్చివేసినట్లు ఆర్ఐ సారిక తెలిపారు.

500 ఏండ్ల కల నెరవేరింది

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28 : 500 ఏండ్ల కల రామమందిర నిర్మాణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిందని బీజేపీ జాతీయ నాయకురాలు కరుణా గోపాల్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆమె మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి 370 సీట్లు దాటుతాయని జోస్యం చెప్పారు.

వర్గీకరణతోనే ఎస్సీలకు న్యాయం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28 : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణతోనే ఆ వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షుడు దైద శ్యాంసుందర్ మాదిగ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మాదిగలు క్రియాశీలక పాత్ర పోషించారని, కానీ మాదిగల జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదన్నారు. వర్గీకరణ హామీని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో నెరవేర్చాలన్నారు. కేవలం వర్గీకరణ చేస్తే సరిపోదని, ప్రాంతాల వారీగా వర్గీకరణ చేయాలన్నారు. రాష్ట్రంలో దళితులకు సంబంధించిన వందలాది ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాయని, వాటిని రికవరీ చేసి అప్పగించాలన్నారు. త్వరలోనే తెలంగాణ మాదిగ దండోరా జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రుద్రాల స్వామి మాదిగ, ప్రధాన కార్యదర్శి పాలడుగు జానయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.మోజెస్ మాదిగ, సెక్రటరీ జనరల్ దారయాదగిరి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగళ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

వీక్షణం సంపాదకుడిపై తప్పుడు కేసు ఉపసంహరించుకోవాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న పత్రికా సంపాదకులు, జర్నలిస్టులు, ఉద్యమ నేతలు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 28 : వీక్షణం సంపాదకుడు వేణుగోపాల్‌పై తప్పుడు కేసులను ఎత్తివేయాలని పత్రికా సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, ఉద్యమ నేతలు కోరారు. 'జర్నలిస్టులపై ఎన్ఐఏ దాడులను ఖండించాలనే అంశంపై సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం ఎ.నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. సమాజంలో జర్నలిస్టు పాత్ర ఎంతో కీలకమైందని, ప్రజల పక్షాన నిలబడితే నేడు కేసులు పెడుతున్నారన్నారు. కేంద్రం ఓ చట్టాన్ని జర్నలిస్టులపై ఉపయోగించడం బాధాకరమన్నారు. వీక్షణం సంపాదకులు వేణుగోపాల్‌కు జర్నలిస్టు సమాజం అండగా నిలబడాలన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టులపై ఇలాంటి దాడులను సరైంది కాదని, కేసులు పెడుతూ ఇబ్బందులు పెట్టాలన్న ఆలోచన మానుకోవాలన్నారు. వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్‌పై దాడిని ఖండిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. సీనియర్ జర్నలిస్టు కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని రాష్ట్ర జాబితాలో ఉన్న శాంతిభద్రతలలోకి కేంద్ర ప్రభుత్వం చొరబడడం అనుచితమని, రాష్ట్ర ప్రభుత్వం నిజంగా సమాఖ్య స్ఫూర్తిని గౌరవిస్తే ఈ జోక్యాన్ని అడ్డుకునే చర్యలు చేపట్టాలని కోరారు. ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒప్పుడు స్వేచ్ఛగా అభిప్రాయాలు ప్రకటించే వెసులుబాటు ఉన్న ఏకైక వృత్తిగా ఉన్న జర్నలిజం గడిచిన పది సంవత్సరాల్లో ఆ స్థానాన్ని పోగొట్టుకున్నదన్నారు. కేవలం విలేకరిగా బాధ్యతా నిర్వహణలో ఉన్న సిద్దిఖీని తప్పుడు కేసుల్లో ఏండ్ల తరబడి జైలులో పెట్టారన్నారు. పాలకులు జర్నలిస్టుల విశ్వసనీయత పోగొట్టాలని ప్రయత్నిస్తున్నదని, అందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నదన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, సీనియర్ జర్నలిస్టు కల్లూరి భాస్కరం, టీయూడబ్ల్యూజే (143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, టీయుడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై హర్షం.. క్షీరాభిషేకం

హిమాయత్‌నగర్ వైజంక్షన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 28: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో భాగంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం హిమాయత్‌నగర్ వై జంక్షన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ జావీద్, దిలీప్‌రాజ్‌రెడ్డి, సంధ్యారాణి, కమల, కిరణ్, జ్ఞానేశ్వర్, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

బండ్లగూడ, ఫిబ్రవరి 28: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులో జనసంద్రంగా మారింది. ఇంటర్మీడియట్ నిబంధనల ప్రకారం విద్యార్థులు అర గంట ముందుగానే పరీక్షా కేంద్రం వద్దకు చేరుకున్నారు. పది నిమిషాముల ముందు నుంచి విద్యార్థులను పరీక్షా కేంద్రంలో అనుమతినిచ్చారు. ఉపాధ్యాయులు మాస్ కాపింగ్‌కు తావు లేకుండా విద్యార్థుల హాల్ టికెట్లు పరిశీలించి వారిని క్షుణంగా తనిఖీలు చేశారు. మొత్తం 382 మంది విద్యార్థులకు గాను 365 మంది విద్యార్థులు హాజరైనట్లు 17 గైర్హాజర్ అయినట్లు పరీక్షల నిర్వహణ అధికారి మురళి తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం అయిన పరీక్షాలు మద్యాహ్నం 12 గంటల వరకు కొనసాగింది. అప్పటి వరకు విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షా కేంద్రం వద్ద వేచి ఉన్నారు.

అసౌకర్యం కలుగకుండా..

మణికొండ, ఫిబ్రవరి 28: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కావడంతో నార్సింగి పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి పర్యవేక్షణలో నార్సింగిలోని గురుకుల సాంఘిక సంక్షేమ వసతిగృహ కేంద్రానికి హాజరైన విద్యార్థులతో కలిసి మాట్లాడారు. అక్కడ ఏర్పాట్లను సిబ్బందితో కలిసి పరిశీలించారు.

తాగునీటి ఇబ్బందులు రాకుండా

బండ్లగూడ, ఫిబ్రవరి 28: వేసవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని జలమండలి సిబ్బందిని మేయర్ మహేందర్‌గౌడ్ అదేశించారు. బుధవారం ఆయన జలమండలి సిబ్బందితో సమావేశమై.. మాట్లాడారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు బస్తీల్లో మంచినీరు సక్రమంగా సరఫరా చేయడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. సమయపాలన పాటించి సరైన సమయంలో మంచినీటి సరఫరా చేయాలన్నారు.

జలమండలి సిబ్బందితో మాట్లాడుతున్న మేయర్ మహేందర్‌గౌడ్

BEFORE THE HON'BLE TELANGANA CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, AT HYDERABAD
C.C. No. 81 of 2023

Between:
Karumanchi Veerasekhara Rao and another S/o. Sri K. Hanumantha Rao, Aged about 65 years, Occ: Business, R/o. Flat No. 310, Fribzi Dattasri Towers, Susheela Hospital Lane, Yellareddyguda, Hyderabad-500073. ...Complainants
AND
3. Muppa Sandeep Vardhan, S/o. M. Bhaskar Rao, Aged 59 years, Occ: Private Service R/o. 6-3-668/10/68, Durga Nagar Colony, Panjagutta, Hyderabad.
4. Smt.T.Pushapavathi, W/o. T.Venkata Reddy Aged 44 years, Occ: House wife Plot No. 54, H.M.T. Sathavahana Nagar Pop. Panjagutta, Hyderabad.
6. M/s.Panchavati Developers A partnership Firm, having its Registered office at 6-3-668/10/68, Durga Nagar Colony, Panjagutta, Hyderabad, rep.by its Managing Partner Sri Muppa Bhaskara Rao, S/o. Late M. Ankamma Aged about 63 years, Occ: Business.
7. Smt.Muppa Jaya Sree W/o. Muppa Bhaskara Rao, Aged about 53 years, Occ: Housewife R/o. 6-3-668/10/68, Durga Nagar Colony, Panjagutta, Hyderabad.
11. T.Venkat Reddy S/o. Late T. Subba Re